క్లుప్తంగా

నేడు కరెంట్ కోత

ఖమ్మంవ్యవసాయం/ఖమ్మంఅర్బన్: నగరంలోని వివిధ ప్రాంతాల్లో లైన్ల మరమ్మతు, నిర్వహణ కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఖమ్మం టౌన్–1 దానవాయిగూడెం 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9నుంచి సాయంత్రం 4 గంటల వరకు, ఖమ్మం టౌన్–2 నెహ్రూనగర్ 11 కేవీ ఫీడర్, ఖమ్మం టౌన్–3 ప్రభుత్వ ఆస్పత్రి 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధి, టౌన్–5 పరిధి రిక్కాబజార్ ఏరియాలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే, టేకులపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8.30నుండి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

నేడు సినీ సంగీత విభావరి

ఖమ్మంగాంధీచౌక్: నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో శనివారం సాయంత్రం 5 గంటలకు సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్వర మాధురి కల్చరల్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు ఆదిరాజు పురుషోత్తమరావు, ఎస్.ప్రకాశ్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధుర గాయకులు ఘంటసాల, బాల సుబ్రమణ్యం పాడిన పాటలను ఈ కార్యక్రమంలో గాయకులు ఆలపిస్తారని తెలిపారు.కళాభిమానులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కేసు పెడతామని బెదిరిస్తున్నారు..

ఖమ్మం మామిళ్లగూడెం: భూ కబ్జాదారుల పక్షాన ఉన్న సత్తుపల్లికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ తమపై కేసు నమోదు చేస్తామని బెదిరిస్తున్నట్లు సత్తుపల్లి మండలం బేతుపల్లి గంగారానికి చెందిన బాధితులు నాగలక్ష్మి, సరితలు ఆరోపించారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. హరేరామ కాంప్లెక్స్‌లో ఉన్న తమ ఇంటిని బాగు చేసుకుంటున్న క్రమంలో ఇంటి పనులను పీసీ అడ్డుకోవడంతో ప్రశ్నించిన తమను మహిళలు అనేది ఆలోచించకుండా అసభ్యకరంగా మాట్లాడి, భయభ్రాంతులకు గురిచేసినట్లు వారు ఆరోపించారు. దీనిపై ఖమ్మం సీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సాంబశివరావు, శేజల్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

చట్టబద్ధత కల్పించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు లంకా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సమయాన ప్రధాని నరేంద్ర మోదీ జెడ్ కమిటీ వేసి వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి తప్పారన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించని పక్షంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు కె.నరసింహరావు, ఇరుకు కృష్ణ, గురుస్వామి, ధర్మ, సంగయ్య, బాలయ్య, ఆశయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ

ఖమ్మంసహకారనగర్: టీఎన్జీఓ అనుబంధ వెటర్నిటీ ఫోరం క్యాలెండర్‌ను సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్, ఆర్.వీ.ఎస్.సాగర్‌లు వెటర్నిటీ శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ వేణుమనోహర్‌తో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నందగిరి శ్రీను, రాష్ట్ర కార్యదర్శి జీ.వీ.ఎస్.ప్రసాద్, నాయకులు సువర్ణన్ పాల్, వల్యా నాయక్, సామా నవీన్, బి.కొండలరావు, ఎన్.వెంకటేశ్వర్లు, టి.విజయరాణి, బి.నాగరాజు, రవి కృష్ణ, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈక్రమంలో జిల్లా గ్రంథాలయ భవనం కూలడంతో సంఘటన స్థలాన్ని టీఎన్జీఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశీలించి ఘటనకు సంబంధించిన వివరాలను గ్రంథాలయ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు రాజు, ఇమాంలను అడిగి తెలుసుకున్నారు.

హెచ్ఐవీపై కళాజాతా

కూసుమంచి: పాలేరు గ్రామంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ నిర్మూలనపై శుక్రవారం కళాకారులు కళాజాతాను నిర్వహించారు. హెచ్ఐవీ వ్యాప్తి, నివారణ మార్గాలు తదితర అంశాలపై కళాకారులు తమ ప్రదర్శనలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాటల రూపంలో కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి స్వచ్ఛంద సంస్థ బాధ్యులు కొండల్‌రావు, కళాకారులు కాంపాటి శ్రీను, చంద్రమోహన్, ప్రేమకుమారి, శివ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	గుంటూరుకారం
వినోద	సైంధవ్
సాయిరాం	గుంటూరు కారం
ఆదిత్య	గుంటూరు కారం
శ్రీనివాస	గుంటూరు కారం
సుందర్	హనుమాన్

– ఖమ్మంగాంధీచౌక్

పాత రైతు బజార్‌నే కొనసాగించాలి


మంత్రి తుమ్మలకు సమస్యను వివరిస్తున్న రైతులు


మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కూరగాయల రైతుల వినతి

ఖమ్మంఅర్బన్: రఘునాథపాలెం మండలానికి చెందిన పలువురు కూరగాయలు పండించే రైతులు శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి తమ సమస్యలను చెప్పుకున్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్‌లో అమ్మకాలు లేక పంట పండించి నష్టపోతున్నామని, మార్కెట్‌లో కనీస సౌకర్యాలు లేవని, ఎన్నిసార్లు ప్రభుత్వ అధికారులకు మొరపెట్టుకున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు మంత్రికి తెలిపారు. గతంలో ఇల్లెందు క్రాస్‌రోడ్డులో ఉన్న రైతు బజార్‌ను గత పాలకులు బలవంతంగా ఖాళీ చేయించారని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ రోడ్డుకు దూరంగా ఉండడం, కొనుగోలుదారులు రాకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు. గతంలో మాదిరి ఇల్లెందు క్రాస్‌రోడ్డులోని పాత రైతు బజార్‌నే కొనసాగించాలని రైతులు మంత్రిని కోరారు.ఈ విషయమై మంత్రి తుమ్మల స్పందించి ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో నెలకొన్న సమస్యలపై నివేదిక ఇవ్వాలని సంబంధిత మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు.

ఎల్‌ఓసీ అందజేత..

ఖమ్మంవన్‌టౌన్: అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నగరంలోని 39వ డివిజన్‌కు చెందిన కమటం అనంతరాములకు శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎల్‌ఓసీ లేఖ అందజేశారు. వైద్య చికిత్సల కోసం సీఎంఆర్‌ఎఫ్ నుంచి ఆర్థిక సాయం చేయించాలని మంత్రిని కోరగా.. ఆయన రూ.లక్ష విలువైన ఎల్‌ఓసీ లేఖను బాధితులకు మంజూరు చేయించి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మదూరి సైదారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవేపై వినతి

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మీదుగా వెళ్లే గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారికి నగరంలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఏర్పాటు చేయించాలని స్థానికులు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం శ్రీరాంహిల్స్‌లో మంత్రిని కలిసిన స్థానికులు ఖమ్మంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ప్రయాణించేందుకు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేయలేని పక్షంలో ఖమ్మం వాసులు నగరానికి బయట చాలా దూరం వెళ్లి రావాల్సి వస్తుందని వివరించారు. నగరంలోని ధంసలాపురం వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేయించేందుకు చొరవ చూపాలని మంత్రిని కోరారు. దీనికి స్పందించిన మంత్రి తుమ్మల సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ధంసలాపురం వద్ద ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మందడపు బ్రహ్మారెడ్డి, తుమ్మ అప్పిరెడ్డి, పాశం బ్రహ్మారెడ్డి, అమర్లపూడి ప్రకాశ్, బాలశౌరి, మందడపు వెంకట్రామ్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానాన్ని సక్రమంగా చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులకు ఆధార్ కార్డును బ్యాంక్ ఖాతాకు అనుసంధానాన్ని సక్రమంగా చేయాలని, అవకతవకలు జరగకుండా చూడాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోకినేపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.శివలింగం అధ్యక్షతన ఖమ్మంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు రోజుకు రూ.600ల వేతన ఇవ్వాలని, ప్రమాదాలలో గాయపడిన కూలీలకు బీమా సౌకర్యం కల్పించాలని, ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులను వ్యవసాయ రంగానికి అనుసంధానాన్ని చట్టం విరమించుకోవాలని కోరారు.కాగా, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా టి.హనుమంతరావును సమావేశం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సమావేశంలో వెల్ల డించారు. అంతకు ముందు జిల్లా కార్యదర్శిగా కొనసాగిన బందెల వెంకయ్యను రిలీవ్ చేయబడ్డారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కంకణాల అర్జున్‌రావు, రెంటాల యాదగిరి, సోమనపల్లి వెంకటేశ్వర్లు, కూరాకుల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

తీరిన దుబ్బ సమస్య..


రోడ్డు పనులు జరుగుతున్న దృశ్యం

సాక్షి ఎఫెక్ట్..

రఘునాథపాలెం: రఘునాథపాలెం జంక్షన్‌లో కొన్నేళ్లుగా నెలకొన్న దుబ్బ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. శుక్రవారం 'సాక్షి'లో ప్రచురితమైన 'దుబ్బతో దుంప తెగుతుంది'అనే కథనానికి స్పందించిన సంబంధిత క్రషర్ మిల్లుల యజమానులు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఖమ్మం–ఇల్లెందు ప్రధాన రోడ్డు రఘునాథపాలెం బస్టాప్ దగ్గర కంకర మిల్లు నుంచి కంకర, దుబ్బ లోడుతో వచ్చే వాహనాలతో ఇబ్బంది పడుతున్న నివాసులు, గ్రామ కాంగ్రెస్ నాయకుడు మందా బుచ్చిబాబు ఆధ్వర్యాన వాహనాలు రాకుండా రోడ్డుపై కందకం తవ్వి ఆందోళన చేపట్టారు. ఈమేరకు స్పందించిన వారు కంకర రోడ్డు వేయుటకు పనులు మొదలు పెట్టగా స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీ ట్రాక్టర్ సొంత పనులకు..

నేలకొండపల్లి: ఆదర్శ పంచాయతీగా అవార్డు అందుకున్న మండలంలోని మోటాపురం గ్రామపంచాయతీ ట్రాక్టర్ స్థానిక సర్పంచ్ సొంత పనులకు వినియోగిస్తున్నారని గ్రామస్తులు మండిపడ్డారు.గతంలో వరిగడ్డి తోలకానికి పంచాయతీ ట్రాక్టర్‌ను వినియోగించారని గ్రామస్తులు ఆరోపించగా.. తాజాగా శుక్రవారం సర్పంచ్ మిర్చి తోలకానికి వాడుతున్నారని తెలిపారు. ఈ నిర్వాహాన్ని వ్యవసాయ కూలీలు, మిర్చి బస్తాలతో వస్తున్న పంచాయతీ ట్రాక్టర్ ఫొటోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని సొసైటీ డైరెక్టర్ బొల్లినేని వెంకటేశ్వర్లు, మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావులు ఆరోపిస్తూ.. కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. వెంటనే సమగ్ర విచారణ నిర్వహించి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

విక్రయాల రిజిస్టర్ నిర్వహణ తప్పనిసరి

కామేపల్లి: ఫర్టిలైజర్ దుకాణాల్లో ఎరువుల విక్రయాలకు సంబంధించిన వివరాలు రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఖమ్మం డివిజన్ ఏడీఏ అజ్మీర శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని ముచ్చర్ల, గోవింద్రాల, జాస్తిపల్లి, మద్దులపల్లి, తాళ్లగూడెం గ్రామాల్లోని విత్తన, ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు ఎరువులు కొనుగోలు చేయాలంటే తప్పనిసరిగా ఆధార్‌కార్డు వివరాలను తీసుకెళ్లాలని, రైతుల వివరాలను సదరు డీలర్లు పీఓఎస్ మిషన్‌లో నమోదు చేసి రైతుకు రశీదును అందించాలన్నారు. దుకాణాల్లో ఎరువుల వివరాలు, ధరలు, స్టాక్ వివరాలను స్టాక్ బోర్డ్‌పై నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ తారాదేవి, ఏఈఓ మహేశ్, జగదీశ్వర్, మున్నీ, ప్రతిభ, ఉషా తదితరులు పాల్గొన్నారు.


తాళ్లగూడెంలో రిజిస్టర్లను తనిఖీ చేస్తున్న ఏడీఏ

అయోధ్య అక్షింతల పంపిణీ

కామేపల్లి: మద్దులపల్లి గ్రామంలో శుక్రవారం ఇంటింటికీ అయోధ్య అక్షంతలను పంపిణీ చేశారు. స్థానిక దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అక్షంతలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మోహన్‌రెడ్డి, కాట్రాల రాంబాబు, జాలె శ్రీనుయాదవ్, సీతారామయ్య, రాజు, నర్సిరెడ్డి, శ్రీను, సురేశ్, గోపి, ఉపేందర్, ముత్తయ్య, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీజే ఆధ్వర్యాన దుప్పట్లు..

ఖమ్మంవన్‌టౌన్: నగరంలోని అజీజ్‌గల్లీలో మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) ఆధ్వర్యాన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా పేదలకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఎంపీజే తరఫున జరిగే ప్రతీ సేవా కార్యక్రమానికి తన సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షుడు ఖాసీం మహ్మద్, హకీమ్, షేక్ అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కూడారై పూజలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని పలు దేవాలయాల్లో శుక్రవారం కూడారై పూజలు ఘనంగా నిర్వహించారు. టేకులపల్లి గోశాలలోని శ్రీవేంకటేశ్వర దేవాలయంలో ప్రధాన అర్చకుడు ఆరుట్ల శ్రీనివాస చార్యులు ఆధ్వర్యాన ప్రత్యేక పూజలు చేయగా.. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈమేరకు స్వామివారికి 108 పాత్రల్లో ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించి భక్తులకు పంపిణీచేశారు. చైతన్యనగర్‌లోని ఆంజనేయ విగ్రహం వద్ద పూజలు అనంతరం ప్రసాదం పంచారు. యూపీహెచ్ కాలనీలోని శ్రీఅభయ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అర్చకుల బృందం ఆధ్వర్యాన పూజలు చేశారు.

నూతన ఓటర్లుగా నమోదు

నేలకొండపల్లి: మండలంలోని బోదులబండలో శుక్రవారం బీజేవైఎం ఆధ్వర్యాన నూతన ఓటు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఓటు ప్రాధాన్యతను వివరించగా.. కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ మోహినుద్దీన్, శ్రీకాంత్, వేణు, శోభన్‌బాబు, రాంబాబు, నరేశ్, రాము, శ్రీను, సురేశ్, ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు


భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యాన ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంవ్యవసాయం: అయోధ్య నగరంలో నిర్మాణం జరిగే బాల రాముని ప్రాణ ప్రతిష్ట, స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నగరంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈనేపథ్యాన భారత వికాస్ పరిషత్ ఆధ్వర్యాన రాపర్తినగర్‌లోని వాకింగ్ గ్రౌండ్‌లో , ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రిటైల్ కూరగాయల మార్కెట్‌లో వ్యాపారుల సంఘం ఆధ్వర్యాన ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్‌తో పాటు పలువురు నాయకులు, వ్యాపారవేత్తలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజు నివాళి

ఖమ్మంమయూరిసెంటర్: కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకుడు శెట్టి రంగారావు సోదరుడు సుధాకర్‌రావు ఇటీవల మృతి చెందగా.. చిత్రపటానికి ఎంపీ రవిచంద్రతో పాటు పలువురు పుష్పాంజలి ఘటించారు. శుక్రవారం సుధాకర్‌రావు దశదిన కార్యక్రమం ఖమ్మంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరగగా ఎంపీతో పాటు పలువురు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పార్టీ నాయకులు తుమ్మల యుగంధర్, మానుకొండ రాధాకిశోర్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యర్రా శ్రీకాంత్, టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా శాఖ అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, సంఘం ప్రముఖులు పొదిల రవికుమార్, కొత్త సీతారాములు, తాళ్లూరి హన్మంతరావు తదితరులు నివాళులర్పించాక రంగారావు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను పరామర్శించారు.

మాజీ మంత్రి సంభాని పరామర్శ..

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రామసహాయం అరవిందరెడ్డి మాతృమూర్తి మాజీ సర్పంచ్ సునితాదేవి ఇటీవల మృతిచెందడంతో సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ శుక్రవారం పరామర్శించి సునీతాదేవి చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబంతో 40 ఏళ్ల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

ఓటు నమోదు చేసుకోండి

తిరుమలాయపాలెం: త్వరలో నిర్వహించనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు ఓటరు నమోదు చేసుకోవాలని మండల తహసీల్దార్ రామ్‌ప్రసాద్ అన్నారు. శుక్రవారం తిరుమలాయపాలెం తహసీల్‌లో సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 6 వరకు ఫారం 18 ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలిపారు. గతంలో ఓటరుగా నమోదైన గ్రాడ్యుయేట్ కూడా కొత్తగా మళ్లీ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అ'పూర్వ' సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న గురువులు, విద్యార్థులు

కామేపల్లి: కామేపల్లి హైస్కూల్‌లో చదివిన పదో తరగతి (2004–05 బ్యాచ్) పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకొని ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కేసు నమోదు

ఖమ్మంఅర్బన్: ఖమ్మంలోని మమత ఆస్పత్రి ఎదురుగా ఈనెల 10న జరిగిన రోడ్డుప్రమాదంలో ఖమ్మం అర్బన్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. నగరంలోని అల్లీపురానికి చెందిన బ్యాంకు ఉద్యోగి సామినేని సైదులు మమత ఆస్పత్రి ఎదురు రోడ్డుపై వెళ్తుండగా పక్క సందులో నుంచి వేగంగా వచ్చిన మరో ద్విచక్రవాహనదారుడు ఢీకొట్టాడు. ఈ ఘటనలో సైదులు తీవ్రంగా గాయపడగా ఆయన బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదైంది.

కేన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం

ఖమ్మం మామిళ్లగూడెం: బ్లడ్‌కేన్సర్‌తో బాధపడుతున్న తల్లాడ మండలానికి చెందిన తడకమళ్ల నరసింహారావు కుమార్తె మణికు జాంబవ వారసులం గ్రూపు సభ్యుల ఆధ్వర్యాన శుక్రవారం ఆర్థిక సాయం అందిచారు. వారు తలా కొంత జమచేయగా వచ్చిన రూ.30,000లు బాధితురాలికి అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్ఎస్ఐ బంక యాకుబ్, గొల్లమండల విజయ్, వేల్పుల నరేశ్, సుధాకర్, వెంకటేశ్వర్లు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి రూ. 22 వేలు..

ఖమ్మంగాంధీచౌక్: నగరానికి చెందిన బి.దేవన్‌కుమార్ అనే విద్యార్థి ఇంటర్ విద్య కోసం పలువురు కలిసి శుక్రవారం రూ.22 వేల ఆర్థిక సాయం అందించారు. ఆర్థిక సాయం చేసిన వారిలో రచ్చబండ సభ్యులు, ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్, వ్యాపారులు, లైయన్స్ క్లబ్ సభ్యులు కలవకుంట్ల గోపాల్‌రావు, జీ.వై.నరేశ్, మన్నెం కృష్ణ, కైలాసపు వేణుగోపాల్, రాగం నరసింహారావు, శేరి శ్రీనివాస రెడ్డి తదితరులు ఉన్నారు.

శిథిల భవనాలను తొలగించాలి

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ, ప్రైవేట్ భవనాలను గుర్తించి వెంటనే తొలగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహ్మద్ సలాం డిమాండ్ చేయగా.. సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకుడు ఆవుల అశోక్, అధికారులను ఒక ప్రకటనలో కోరారు. శుక్రవారం కూలిపోయిన గ్రంథాలయ భవనాన్ని సీపీఐ నాయకులు సందర్శించిన సందర్భంగా సలాం మాట్లాడారు. గ్రంథాలయానికి సెలవు దినం కావడంతో భవనంలో ఎవరూ లేరని, దీంతో పెను ప్రమాదం తప్పిందని అన్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన శిథిల భవనాలను తక్షణమే మున్సిపాలిటీ అధికారులు కూల్చివేసి ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, జ్వాలా నరసింహారావు, ఎండీ రెహమాన్, ఎస్‌కె చానా, డి.శేఖర్, ఎస్‌కె.రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

కూసుమంచి: సంక్రాంతిని పురస్కరించుకుని పొంగులేటి శ్రీనివాసరెడ్డి యూత్ ఆధ్వర్యాన కూసుమంచిలో నిర్వహిస్తున్న మూడు మండలాల స్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. సర్పంచ్ చెన్నా మోహన్, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు ఎండీ హఫీజుద్దీన్, దామోదర్‌రెడ్డి, అహ్మద్ అలీ, బారి వీరభద్రం, మల్లికార్జున్, భూపాల్‌రెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న యువకులు

కూసుమంచి: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పాలేరు గ్రామంలో యువత మేలుకో ఆర్గనైజేషన్ ఆధ్వర్యాన తలసీమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు శీలం రామకృష్ణ, అధ్యక్షుడు సునావత్ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు బత్తుల వీరబాబు, కార్యదర్శి గోపె వినయ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు ఎండీ.హఫీజుద్దీన్, ఎడవెల్లి రాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

కామేపల్లి: టీఎస్ యూటీఎఫ్ కామేపల్లి మండల నూతన కమిటీ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.వెంకటేశ్వరస్వామి, ఉపాధ్యక్షుడిగా వట్టికొండ శ్రీనివాసరావు, కార్యదర్శులు నాగులుమీరా, వెంకటేశ్వర్లు, నల్లమోతు శ్రీనివాసరావు, వెంకటనర్సయ్య, సంధ్యారాణి, లీలా వినోద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వివేకానందుడి జీవితం ఆదర్శం

స్వామి వివేకానందుడి జీవితం యువతకు ఆదర్శప్రాయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాలు, పార్టీ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, వివిధ సంఘాల నాయకులు సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పాశ్చాత్య సంస్కృతిని తీవ్రంగా వ్యతిరేకించిన వివేకానందుడి సేవలను కొనియాడారు. యువజనోత్సవాల్లో భాగంగా ర్యాలీలు తీశారు. – సాక్షి నెట్‌వర్క్


ఖమ్మం మామిళ్లగూడెం: పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న బీజేపీ శ్రేణులు


ఖమ్మంగాంధీచౌక్: వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యాన ర్యాలీ


నేలకొండపల్లి: బోదులబండలో..


ఖమ్మం స్పోర్ట్స్: ఎన్‌వైకే ఆధ్వర్యాన..

ఉర్రూతలూగించిన సంబురాలు

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పలు ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు పండుగ ప్రాధాన్యతను తెలపడంతోపాటు విద్యార్థులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. – సాక్షి నెట్‌వర్క్


సర్వజ్ఞ పాఠశాలలో చిన్నారులపై భోగి పండ్లు పోస్తున్న డైరెక్టర్లు నాగేంద్ర కుమార్, నీలిమ


ఖమ్మంసహకారనగర్: అభ్యసన పాఠశాలలో సంక్రాంతి వేడుకలు


ఖమ్మంసహకారనగర్: లిటిల్ ఇండియన్ పాఠశాలలో బహుమతులు అందిస్తున్న దృశ్యం


ఖమ్మంఅర్బన్: బొమ్మ కాలేజీలో భోగి మంటల వద్ద విద్యార్థులు,అధ్యాపకుల సందడి